విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

నేడు జన్‌కో ఎదుట గిరిజనుల నిరసన

విశాలాంధ్ర-ముత్తుకూరు: పైనాపురం దేవర దిబ్బ గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏపీ జెన్‌కో గేటు వద్ద నిరసన చేపడతామని రాష్ట్ర గిరిజనుల సంఘం నాయకులు చినపెంచలయ్య ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జన్‌కో బూడిద చెరువు కారణంగా దేవరదబ్బ గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారని, వారిని తక్షణం సురక్షిత ప్రాంతానికి తరలిస్తూ ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు.

జగనన్న సురక్ష శిక్షణ పరిశీలన

విశాలాంధ్ర- నెల్లూరు: గృహ సారధులకు, సచివాలయ కన్వీనర్లకు, గ్రామ వాలంటీర్లకు కలిగిరి మండలంలోని పొలం పాడు సచివాలయంలో జరుగుతున్న జగనన్న సురక్ష శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పథకం జూలై 1 వ తేది నుండి 30 వరకు జరిగే జగనన్న సురక్ష పథకంలో పేద ప్రజల కోసం ఎటువంటి పీజు చెల్లించకుండా కుల ధ్రువీకరణ, ఆదాయం ధ్రువీకరణ, మ్యారేజ్ సర్టిఫికెట్, ముటేషన్, రేషన్ కార్డు లో చేర్పులు మార్పులు తదితర సేవలు ఉచితంగా అందించేందుకు కృషి చేస్తున్నారని అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలకు వివరించి తెల పాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల విస్తరణ అధికారి వెలుగోటి మధు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

రామచంద్ర ప్రసాద్ కి ఘన సత్కారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏవీకే ఫౌండేషన్ కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం టౌన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పద్య కళాపరిషత్అధ్యక్షుడు రామచంద్ర ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్. బల రామనాయుడు మాట్లాడుతూ కేత అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ ఔత్సాహితులను ప్రోత్సహిస్తుందని అన్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి. మెట్టు రామచంద్ర ప్రసాద్ కు కళా పోషకుడు అనే బిరుదును అందజేశారు. .ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కేత సుబ్బారావు నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్. లలిత కుమార్ యాదవ్ మల్లికార్జున్ .సత్యం రవికుమార్. రఘురాం రెడ్డి పాల్గొన్నారు. పాటలు డాన్సులో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు.

జగనన్న సురక్ష శిక్షణ సందర్శన

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని పోలినేని చెరువు సచివా లయంపరిధిలోని పోలినేని చెరువులో జరుగు తున్న సురక్ష కార్యక్రమంలో ఆదివారం ప్రతి ఇంటింటికి గృహ సారధులు, సచి వా లయ కన్వీనర్లకు, గ్రామ వలంటీర్ల తో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వే శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, తహశీల్దార్ సుందరమ్మ పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పథకం జూలై 1 వ తేది నుండి 30 వరకు జరిగే జగనన్న సురక్ష పథకంలో పేద ప్రజల కోసం ఎటువంటి పీజు చెల్లించకుండా కుల ధ్రువీకరణ, ఆదాయం ధ్రువీకరణ, మ్యారేజ్ సర్టిఫికెట్, ముటేషన్, రేషన్ కార్డు లో చేర్పులు మార్పులు తదితర సేవలు ఉచితంగా అందిం చేందుకు కృషి చేస్తున్నా రని అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలకు వివరించమని తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల విస్తరణ అధికారి సుమంత్,ఆర్ ఐ నర్సయ్య, సచివాలయకన్వీనర్ యాళ్ల శివకుమార్ రెడ్డి, కార్యదర్శి ఏడుకొండలు, సచివాలయ సిబ్బం ది, వలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

బిజెపి విద్యుత్ సంస్కరణలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడం సిగ్గుచేటు



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడం సిగ్గుచేటని వామపక్షాల నాయకులు పేర్కొన్నారు. పెంచిన కరెంట్ బిల్లు తగ్గిం చాలని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ని వామపక్ష నాయకులు ఆదివారం కలిసి కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు దామ అంకయ్య, మూలం రమేష్ మాట్లాడుతూ బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లు ను దేశంలోని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించిన మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్వాగతించి ఆ సంస్కరణ బిల్లును ప్రజలపై భారాలు మోపుతూ గత సంవత్సరం మూడున్నర వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా విద్యుత్ బిల్లులు వేసి ప్రజల నుండి డబ్బును వసూలు చేశారన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యుత్ సంస్కరణల పేరుతో అదనపు బిల్లులు ద్వారా ప్రజల నుండి దాదాపు పదివేల కోట్ల రూపాయలు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో నేడు ప్రజలకు విద్యుత్ చార్జీలు అధికంగా వచ్చాయని, ప్రజలు ఇలాంటి విద్యుత్ సంస్కరణకు వ్యతిరేకంగా తమ నిరసనలు తెలపాలన్నారు. కరెంట్ బిల్లును చూస్తేనే షాక్ కొడు తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్ బిల్లు గురించి వివరించాలని ఆనం రామనారాయణరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, షానవాజ్ పాల్గొన్నారు.

మందు, గంజాయి వంటి అలవాట్లతో కుటుంబాలు విచ్చిన్నం : డిఎస్పీ

విశాలాంధ్ర -కందుకూర్ రూరల్: ఉప్పు చెరువు ప్రాంతం అందరూ పేదవాళ్ల నివసించే ప్రాంతం. ఈ ప్రాంతంలో సాయంత్రానికి పనికి పోయి వచ్చి యువకులు మందు తాగటం, గంజాయి సేవించడం అనేక రకమైన చెడు అల వాట్లకు లోనై కుటుంబాలు దెబ్బ తింటు న్నాయని దీని కారణంగా స్పందించిన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మీ ప్రాంతం లో ఎవరైనా బెల్టుషాప్ నిర్వ హించిన అసాంఘిక కార్యక్ర మా లకు పాల్పడ్డ పోలీసు వారికి వెంటనే తెలియజే యా లని మహిళలను , బాలిక లను ఎవరై నా ఇబ్బందికలిగిస్తే 112 కు డయల్ చేస్తే సత్వరమే న్యాయం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్ర మంలో ఎస్ ఐ,హనీఫ్ సీఐ, వెంకట రావు సచివా లయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజ్ఞానంతో సమాజంలో చైతన్య అందించిన సాహితీవేత్త ప్రజాకవి మహా స్వప్న

విశాలాంధ్ర -లింగసముద్రం: సమాజంలో రాజ్యమేలుతున్న అన్యాయాలు అరాషకాలు దాడు లు ప్రత్యక్షంగా చూసినా దిగంబరకవి మహా స్వప్న తన కలంతో అక్షర చైతన్యాన్ని రగిలించే విధంగా కవితలను అందించి ప్రజలను చైతన్య పరిచిన మహనీయుడు అని ప్రముఖ సాహితీవేత్త జయ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ పూరి మెట్ల బాలకోటయ్య అధ్యక్ష తన దిగంబరకవి మహా స్వప్న నాలుగవ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జయ రావు మాట్లాడుతూ రాత్రిపూట ప్రజల్లో వెలుగులు నింపేందుకు ఉదయించే సూర్యుని చాటుకొని తుది శ్వాస వరకు సమాజ ఇతర కోసం అక్షర విన్యాసంతో ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు అని మహా స్వప్నను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు మాధవ రావు విశ్రాంత ఉపాధ్యాయులు వి. వి.శేషయ్య మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు మార్తాటి ఈశ్వర్ గోపాల్ లోకో సత్త నెంబరు మాల కొండ రెడ్డి, చిట్టి ,తోటి బాలకోటయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలంలోని సాయి పేట వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. భీమవరప్పాడు ,సాయిపేట మధ్య లో రోడ్డు పక్కన యారో మార్క్ ఉన్న స్తంభాన్ని డీ కొని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పొలాల వద్ద ఉన్న పశువులు కాపరులు వారిని గమనించి 108 అంబులెన్సు అంజి రెడ్డికి కొండాపురం ఎస్. ఐ ఖాజాకి సమాచారం రావడంతో పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గాయపడ్డ వారిని కావలి వైద్యశాలకు తరలించారని ఆయన తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు రేణమాల గ్రామానికి చెందిన వారని, ఒకరికి తల, మరొకరికి చెయ్యి విరిగిందని తెలిపారు.

యానాది శెట్టిని పరామర్శించిన పసుపులేటి

విశాలాంధ్ర - కావలి : పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గ్రంధి యానాది శెట్టి ని ప్రముఖ పారిశ్రామికవేత్త, త్రిపుర కన్స్ట్రక్షన్స్ అధినేత, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆరోగ్యం సరిగాలేక విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని మాజీ మునిసిపల్ చైర్మన్, పేదల వైద్యుడు డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు, ట్రస్ట్ మెంబర్స్ తో కలసి పసుపులేటి సుధాకర్ గ్రంధి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

1 నుండి మండలంలో జగనన్న సురక్ష: ఎంపిడివో

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలో జులై1వ తేదీ నుండి 25తేదీ వరకు మండలంలో జగనన్న సురక్ష జరుగుతుందని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల(జులై)1వ తేదీన పోలినేని చెరువు, అయ్యవారిపల్లి గ్రామాలలో జరుగుతుందని, 4వతేదీన బడేవారి పాలెం, నేకునాంపురం, 6వతేదీన కళవల్ల, నలదళపూరులో జరుగుతుం దన్నారు. 11న చుండి, అంకభూపాలపురం, 13న శాఖవరం, నూకవరం, 15న పోలినేనిపాలెం,18 నసమీర్ పాలెం, 20న కొండసముద్రంలో జరుగు తుందన్నారు. 22న నవలేటివారిపాలెం, 25న పోకూరు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన జగన్ అన్న ధ్రువీకరణ పత్రాలతో పాటు రేషన్ కార్డులో పేరు చేర్చుట, ఆధార్ సమస్యల పరిష్కారం, తదితర సమస్యలు విని వెంటనే పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ సూచిం చారు.

క్రిష్టియన్లకు వరాల జల్లు

నారా లోకేష్ హామీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు యువగళం పాదయాత్ర లో నారా లోకేష్‌ని కలిసి క్రిస్టియన్ సమస్యలపై వినతి పత్రం అందించారు. వారి స్పందన కు టిడిపి క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏఐసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రిస్టియన్ల సంక్షేమం, అభివృద్ధి కి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీ ఇవ్వడం హర్షదాయకమని టిడిపి క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఊరందూరు సురేంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా వివిధ జిల్లాల్లో క్రిస్టియన్లు ఇచ్చిన వినతుల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట యువగళం పాదయాత్రలో లోకేష్ బాబుని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ క్రిస్టియన్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసి ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని క్రిస్టియన్ల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.సురేంద్ర మాట్లాడు తూ కోఆప్షన్ పదవులలో మైనారిటీ కోట లో క్రైస్తవుల కు న్యాయం చేయాలని, పాత పథకాలు అయిన పెళ్లి కానుక,క్రిస్మస్ కానుక, సబ్సిడీ లోన్ లు, జెరూసలేం యాత్ర కు నిధులు, చర్చి నిర్మాణలకు ఆర్థిక సహాయం చెయ్యాలని కోరారు. క్రిస్టియన్లకు కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు నిధులు కేటాయించడం తో పాటు స్మశానవాటికలకు స్థలాలు, చర్చిలకు స్థలాలు, ఫాస్టర్ లకు గృహనిర్మాణం, ఫాస్టర్లకు ప్రత్యేక గుర్తింపుకార్డులు, గుర్తింపు కలిగిన ప్రతి పాస్టర్ కు గౌరవవేతనం అందిస్తామని,ఫాస్టర్ లకు వివాహ రిజిస్ట్రేషన్ సులభతరం, క్రిస్టియన్ భవన్ నిర్మాణాలకు గ్రామ స్థాయి నుండి ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని,చర్చి లపై దాడులను, సువార్తికులకు రక్షణ విషయం లో లా అండ్ ఆర్డర్ ని కాపాడుతామని, లోకేష్ ప్రకటించడం హర్షదాయకమన్నారు.పాత పథకాలు అన్ని కొనసాగిస్తామని చెప్పారు. అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జవహర్ నవోదయకు రాపూరు మండల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-రాపూరు: జవహర్ నవోదయకు రాపూరు మండలం ఏపూరు గ్రామంకి చెందిన కేతు రమణా రెడ్డి కుమారుడు కేతు పెంచల శరత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ చైతన్య నవోదయ సింగరాయకొండలోని విద్యాలయంలో 6 వతరగతి కోచింగ్ తీసికొని నవోదయ పరీక్షలు రాసి ఉతీర్ణుడయ్యాడు. జవ హర్ నవోదయ పాస్ అయి 80 మందిలో ఏపూరు పిల్లవాడు ఎంపికై కేంద్ర ప్రభుత్వ నెల్లూరు జిల్లా కృష్ణా పురం నవోదయ లో సీ టు లభించింది. 6 వతరగతి నుండీ ఇంటర్మీడియట్ వరకు అన్ని ఉచితంగా సిబిఎస్ఇ సిలబస్‌లో విద్యను అందించనున్నారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని నేకునాంపురం గ్రామం మరియు బీసీ,ఎస్సీ,ఎస్టీ కాలనీ లలో ఇటీవల వీధి దీపాలు మరమ్మతులకు గురి కావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఆదివారం విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నందుకు వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా సర్పం చ్ కొల్లూరి లక్ష్మమ్మ నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల సమ స్యల వివరాలు సేకరించి పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. వీధి దీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ ను ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ, కొల్లూరి గోవిందయ్య, విద్యుత్ సిబ్బంది, గ్రామ స్తులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ బి పోరాటం

ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ చైతన్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్రంలో రోజు రోజుకీ విద్యా రంగ సమస్యలు పెరిగిపోతు న్నాయని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బి) ఉద్యమాలు త్రీవతరం చేస్తుందని అఖిలభారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ చైతన్య తెలిపారు. ఏఐఎస్బి 1951 జూన్ 25 నాడు సోషలిజం, శాంతి, అభ్యుదయం నినాదంతో దేశవ్యాప్త విద్యారంగ సమస్యల పరి ష్కారం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించారని, నేటికీ 72 వసంతాలు పూర్తిచేసుకుని 73వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నెల్లూరు నగరంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాయని, నరేంద్ర మోడీ విద్యను ప్రైవేటీ కరణ, కార్పొరేటీకరణ,కాషాయీకరణ పేరుతో దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థ లను ప్రైవేట్ యూనివర్సిటీలకు దాసోహమై ప్రభుత్వ విద్య ను విచ్చిన్నం చేస్తున్నారని ఆయన వాపోయారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో టీచర్ల అధ్యాపకుల కొరత వల్ల ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గుతుందని ఆయన వాపోయారు. అధికారం లోకి రాక ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగులకు హామీ ఇస్తూ ప్రతి ఏటా జనవరిలో డీఎస్సీ నిర్వహించి టీచర్ల కొరత తీరుస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు డీఎస్సీ నిర్వహించ పోవడం సిగ్గుచేటని వారు వాడు దుయ్యపట్టారు. రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు చైతన్య నారాయణ రవీంద్ర భారతి భాష్యం లాంటి విద్యా సంస్థలు ఈ టెక్నో, ఒలంపియాడ్,కాన్సెప్ట్, ఐ ఐ టి ఫౌండేషన్ పేరుతో తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కూడా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం కై కృషి చేయకపోతే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు జిల్లా కార్యదర్శి రాకీ, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర, హర్ష, రూరల్ ఉపాధ్యక్షులు రహమతుల్లా, సిటీ నాయకులు వినయ్, కార్తీక్, రాజేష్,రవి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగకరం

- పరవస్తు నాగసాయి సూరి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆర్థిక స్తోమత లేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని సెంట్రల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగసాయి సూరి పరావస్తు అన్నారు. దర్గామిట్టలోని ఎస్టీ జోసెఫ్ నర్సింగ్ కాలేజీ ప్రాంగణంలో ఆదివారం వియాని హోమ్, నగరంలోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, పీఎంపీ అసోసియేషన్, భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్, అద్భుత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగసాయి సూరి పరవస్తు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ కరమని, ఈరోజు ఐదు మండలాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు, బడుగు, బలహీన వర్గాల బాల బాలికలు 450 మందికి రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం ఎంతో అభినం దనీయ మన్నారు. దాతల సహకారం తోనే ఇలాంటివి సాధ్యపడతాయని, నేడు సాధారణ జ్వరానికి కూడా వేలకు వేలు ఖర్చు అవుతుందని, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పీఎంపీ గౌరవాధ్యక్షులు జయప్రకాష్ మాట్లాడుతూ ఈరోజు రక్త పరీక్షలు చేయించుకున్న చిన్నారులలో చాలా మందికి రక్తహీనత ఉన్నదని, వీరు హిమోగ్లోబిన్ పెంచే మాత్రలతో పాటు, తాజా ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు ఎక్కువగా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ శిబిరానికి విచ్చేసిన ప్రజలకు, బాల బాలికలకు ఉచితంగా భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వియానిహోమ్ సిస్టర్స్ రూబియా, జయ, రమ, ప్రముఖ వైద్యులు డా.నిజాం, డా.శ్రీధర్ రెడ్డి, డా.రాధాకృష్ణ, డా.ప్రసన్న, డా.రాధిక, మహావీర్ జైన్ జవాన్ మల్ జైన్, అద్భుతా ఫౌండేషన్ సాల్మన్, కోరేశ్, రూట్స్ చైర్మన్ షేక్ రసూల్, పీఎంపీలు శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, సి.వీరయ్య, డి.శ్రీనివాసులు, పి.మోహన్, యస్.రాము, విలియం, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమర్జెన్సీపై పోరాడిన వారికి సన్మానం

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులో ఉన్న బిజెపి జిల్లా కార్యాలయంలో ఎమర్జె న్సీ వ్యతిరేకంగా పోరాడి అరెస్టై జైలులో సత్యాగ్రహ సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహిం చారు. నెల్లూరు జిల్లాకు చెందిన దువ్వూరు రాధాకృష్ణ రెడ్డి ప్రముఖ బిజెపి నాయకులు బి. సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ సెనేట్ మెంబర్ ఎస్వీ , యూనివర్సిటీ తిరుపతి కన్వీనర్ కొనక కనకమ్మ ఆశయ సాధన సమితి నెల్లూరు. వారికి వీరులుగా ఎమర్జెన్సీ సమయం లో సత్యాగ్రహానికి పూనుకుని అరెస్టు అయి జైలులో వున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాష్ట్ర నాయకులు కోడూరు సత్యం , బిజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, భరత్ కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయ రెడ్డి, దాసరి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ అడ్వకేట్, సభ్యుడు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నెల్లూరు వారు కలసి దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, బి సురేంద్రనాథరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 48 ఏళ్ల క్రితం దేశంలో విధించిన ఎమర్జెన్సీ పరిస్థితులు గుర్తు చేసుకుని ఆ కాలంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన సత్యాగ్ర హ వీరులను గౌరవించడం మంచి సంప్రదాయం అన్నారు.

ఆనం రాజకీయ చరిత్రను పతనం చేస్తా..

-చేతనైతే నగరానికి టిడిపి టికెట్ తెచ్చుకో
-ప్రారంభించిన చోటే ముగింపు పలికిస్తా
-ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ధ్వజం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సుదీర్ఘ రాజకీయ కుటుంబం అని చెప్పుకునే, ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి రాజకీయ చరిత్రను పతనం చేస్తానని, నగర ఎమ్మెల్యే పి.అనిల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. స్థానిక మాగుంట లేఅవుట్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. నెల్లూరు నుంచి ప్రారంభమైన ఆనం రాజకీయాలకు, రానున్న ఎన్నికల్లో నగరంలో తమ పార్టీ విజయభేరి మోగించి, ముగింపు పలుకుతావని ధీమా వ్యక్తం చేశారు. ఆర్భాటాల కోసం మాట్లా డుతున్న ఆనంకు చేతనైతే, నెల్లూరు నగరానికి రాబోయే సార్వత్రిక ఎన్నికలకు టిడిపి నుంచి టికెట్ తెచ్చుకోవాలని ఎద్దేవా చేశారు. జరగనున్న ఎన్నికల్లో తాను నెల్లూరు నగరంలో విజయం సాధించకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలుగుతానని ప్రకటించారు. వివిధ సందర్భాలలో తనను ఆనం, బచ్చా..బచ్చా అని సంబోధిస్తున్నారని అన్నారు. తాను ఆయన కంటే వయసులో చిన్నవాడినేనని, తాను బచ్చానేనని పేర్కొన్నారు. అయినప్పటికీ తాను రాజకీయాలలో మెండుగా ప్రజా ఆదరణ పొంది, రాజకీయాలలో కొనసాగుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొంది, టిడిపిలోకి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. వైసీపీతో గెలుపొంది, టిడిపిలోకి వెళ్లేటప్పుడు, రాజకీయ కుటుంబం కలిగిన ఆనంకు, రాజీనామా చేసి వెళ్లా లని తెలియదా? అని ప్రశ్నించారు. తాను ఆయనను ప్రశ్నించి నందుకు, రాజీనామా చేసి ఎన్నికలకు పోటీ పడమని ఆయ న అన్నాడని అన్నా రు. సుమారు రెం డు, మూడు నెలల్లో ఎన్నికలు ప్రారంభ మవుతాయని తెలిపారు. ఈ లోపు రాజీ నామాలు చేసి పోటీకి దిగడం, ప్రజాధనాన్ని వృథా చేసినట్లే అవుతుందన్నారు. జరగనున్న ఎన్ని కల్లో ప్రజలు ఆనంకు తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. రాజకీయ కుటుంబం కలిగిన ఆనం రాజకీయాలకు, ప్రజలు ముగింపు పలికే రోజులు దగ్గరనే ఉన్నాయని విమర్శించారు.

అందుబాటులోకి మున్సిపల్ పార్క్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు ముత్యాల కుంట వద్ద 40 లక్షల రూపాయలతో ఆధునీకరణ చేసిన కందుకూరు ఉద్యా నవన పార్కును శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, నెల్లూరు జడ్పీ సీఈవో చిరంజీ వి పాల్గొన్నారు.

హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్ర మంలో భాగంగా నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణం లో జనార్ధన హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్‌ను ఆదివా రం నిర్వహించారు. ఇందు లో భాగంగా నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో జనార్ధన కాలనీలోని మదీన మసీదులో హర్ దిల్ మే వైయస్సార్ హం సబ్ జగన్ కె సాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు సంధాని బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం, మసీదుల్లో మౌలిక వసతుల కల్పనపై నివేదికను ఇచ్చామన్నారు. ఇప్పటికే మసీదుల్లో ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తోం దన్నారు. ఇంకా మరి కొన్ని మసీదుల్లో ఇమామ్లకు మౌజనులకు గౌరవ వేతనం ఇవ్వాలని ముస్లిం సోదరులు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు రఫీ, యువ నాయకులు రహీం, మస్తాన్, బాబు, మసీదు కమిటీ సభ్యులు అబ్దుల్ కరీం, జహంగీర్ మహబూబ్ బాష పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర- జలదంకి: రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం మోపుతున్న అదనపు భారాన్ని తగ్గించాలని జలదంకి మండలం సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వా నికి సూచించాయి. శనివారం జలదంకి లోని స్థానిక సీపీఎం కార్యా లయంలో ఆయా పార్టీల నేతలు సమావేశ మయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీని మరచి రాష్ట్ర పాదయాత్ర లో ప్రజలకు ఇచ్చిన హామీని మరచి విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా వ్యవసాయ ఉపాధ్యక్షులు తాళ్లూరి మాల్యాద్రి, కాంగ్రెస్ నాయ కులు వేలమూరి శివ శేఖర్ రెడ్డి,సీపీఎం నాయకులు నరిసింహులు పాల్గొన్నారు.

అనుచరుడికి అండగా నిలిచిన దాట్ల

విశాలాంధ్ర- నెల్లూరు: దాట్ల చక్రవర్దన్ రెడ్డి అనుచరుడికి అండగా నిలిచారు. తన వంతుగా లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తా నని హామీ ఇచ్చిన కోటంరెడ్డి సోదరులకు సన్ని హితంగా ఉన్న దాట్ల చక్ర వర్దన్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకు న్నారు. గత 10 ఏళ్ల నుంచి తనకు ముఖ్య అనుచరుడిగా వ్యవహరిస్తున్న నెల్లూరు నగర నియోజక వర్గం బర్మా షెల్ గుంటకు చెందిన మల్లి అనారోగ్యంతో మరణించారు. ఆ వార్త తెలియ గానే దాట్ల చక్రవర్దన్ రెడ్డి ఆదివారం ఆ ప్రాంతానికి వెళ్లి మల్లికార్జున భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. వారి కుటుం బానికి అండగా నిలుస్తూ మల్లి కూతురి పేరు పై 1 లక్ష రూపాయలు ఫిక్సడ్ డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు.

50 శాతం సబ్సిడీతో పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు: 50 శాతం సబ్సిడీతో వచ్చిన విత్తనాలు పంపిణీ

చేయను న్నామని వ్యవసాయ అధికారి జహీర్ భాషా పేర్కొ న్నారు. ఆయన తన కార్యాలయంలో స్థానిక మీడియాతో మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి ఆదేశాల మేరకు జనుము జి లగలు పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం సబ్సిడీతో అందించేందుకు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాట్లు చేసి ఉన్నామని తెలిపారు. రైతులు బయోమెట్రిక్ విధానం ద్వారా ఆధార్ కార్డు పాస్ బుక్ తీసుకొని అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద నమోదు చేసుకొని విత్తనాలు పొందాలని కోరారు. పిలిపిసర్లు 110 క్వింటాళ్లు జిలుగులు 220 క్వింటాళ్లు స్టాక్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక రైతు ఈ పచ్చిరొట్ట విత్తనాలు పొంది పొలాల్లో మంచి దిగుబడి సాధించాలని కోరారు.

41 మంది టిడిపి నేతలపై కేసు నమోదు

- భారీగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న టిడిపి శ్రేణులు
- వ్యవస్థలను ఎమ్మెల్యే భ్రష్టు పట్టిస్తున్నాడని విరుచుకుపడ్డ మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: అక్రమ గ్రావెల్ తవ్వకాలు, తరలింపు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారుకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన టీడీపీ శ్రేణులపై శనివారం రాత్రి కావలి రెండవ పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించారని తహశీల్దారు మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 41 మంది పై కేసు నమోదు చేశారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడానికి శుక్రవారం తహశీల్దారు కార్యాలయానికి భారీ సంఖ్యలో టిడిపి నాయకులు తరలివెళ్లారు. తహశీల్దార్ లేకపోవడంతో ఆయన

వచ్చే వరకు కార్యాలయంలో బైఠాయించారు. అనం తరం వంట వార్పు కార్యక్రమం నిర్వహిం చారు. తహశీల్దారు వచ్చిన తరు వాత వినతిపత్రం ఇచ్చి వెను దిరి గారు. దీనిపై కేసు నమోదు కా వడం, శనివారం రాత్రి సుబ్బా నాయుడు ను అరెస్ట్ చేయడా నికి టిడిపి కార్యాలయానికి పోలీసులు పెద్ద ఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్రమ గ్రావెల్ తరలింపు, దోపిడీ పై పోరాటం నిరంతరం చేస్తానని, ఎక్కడికైనా వస్తానని మాలేపాటి పోలీసు లకు చెప్పడం, అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. సొంత పూచికత్తుపై ఆయనను విడుదల చేశారు. పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన ఆయన మాట్లాడుతూ అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవాలని కోరితే స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఒత్తిడితో టిడిపి నేతలపై కేసులు నమోదు చేశారని ఆరోపించారు. వ్యవస్థలను ఎమ్మెల్యే భ్రష్టు పట్టిస్తు న్నాడని విమర్శిం చాడు. గ్రావెల్ దోపిడీలో ఎమ్మెల్యే, రెవెన్యూ, మైనింగ్ శాఖలకు వాటాలు ఉండటం వల్లే అక్రమంగా తరలిస్తూ, చూసీ చూడనట్లు వ్యవహరి స్తున్నారన్నారు. అక్రమ గ్రావెల్ తరలింపు పై నిరంతరం పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు పా ల్గొన్నారు.

పకడ్బందీగా జగనన్న సురక్ష నిర్వహించాలి

- వాలంటీర్లకు, అధికారులకు జెసి ఆదేశం- ఏఎస్ పేటలో సురక్ష పరిశీలన

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేద లందరికీ సేవలం దించాలన్న దృక్పథంతో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకం లో గ్రామ స్థాయిలో సర్వే చేసి ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సూచించారు. ఏఎస్ పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సురక్ష సర్వే లో భాగంగా జెసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు గృహాలకు వెళ్లి వారి సమస్యలను అందుతున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమకు కాలనీలు తెల్లపాడు వద్ద చెరువులో లోతట్టు ప్రాంతంలో పక్క పంచాయతీలో ఇచ్చారని అందు వల్ల తమకు ఇబ్బందిగా ఉందనిఅన్నారు. అందువల్ల ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరలేదని స్థానిక అధికారులు నాయకులు తమకు అన్యాయం చేశారని ఏఎస్‌పేట పంచాయతీ పరిధిలోనే తమకు కాల నీలు ఇవ్వాలని జెసి దృష్టికి తెచ్చారు. పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని జెసి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో భాగంగా జరుగు తున్న ఇంటింటి సర్వే పరిశీలించేందుకు వచ్చానన్నారు. ఆయనతోపాటు తహశీల్దార్ రమణారావు, వీఆర్వో మీరావలి, కార్యదర్శి యస్ దాని భాష, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేటి నుండి గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలో రెండు రోజులు వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గోనుపల్లి సచివాలయ పరిధిలోని గోనుపల్లి, రాంకూరు, పెంచలకోన గ్రామాల్లో ఈనెల 26, 27 తేదీల్లో సోమవారం, మంగళవారం లలో మధ్యాహ్నం మూడు గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డవలప్ మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షు లు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు మేరిగా మురళిధర్, రాపూరు మండ ల ప్రముఖులు సుదీర్ఘ రాజకీయ పాప కన్ను కుటుం బీకులైన బాబాయి, అబ్బాయిలైన వైసీపీ నాయ కులు

మాజీ ఎఎంసి చైర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి, పాప కన్ను దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. మండల అధికారులు, నాయకులు పాగ్గొలనాలని సందర్శిస్తున్న గ్రామల ప్రజలు తమ సమస్యలను తెలిపి సమస్యలు పరిష్కరించు కోవచ్చు నని తెలిపామని మండల వైసిపి జెసిఎస్ ఇన్‌చార్జీ డి.ఎల్.నారాయణ రెడ్డి తెలిపారు.

మాకొద్దు బాబోయ్ ఈ లేఔట్ అంటున్న లబ్ధిదారులు

- పరిశీలించిన సీపీఐ బృందం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపాల్టీ పరిధిలోని జగనన్న ఇళ్ల స్థలాలను కందుకూరు లేఔట్ ను సీపీఐ బృందం పరిశీలిం చింది. ఈ సందర్భంగా సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారు లకు మున్సిపాలిటీ నుండి 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండి కందుకూరు పంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలు ఇవ్వటం వల్ల పేద ప్రజలు ఇక్కడ నివాసానికి మొగ్గు చూపటం లేదని తమకు పట్టణ ప్రాంతంలోనే ఇల్లు స్థలాలు ఇవ్వాలని తాము పనులు చేసుకోవడానికి పట్టణం లో అనుకూలంగా ఉంటుందని పట్టణానికి దూరంగా ఉండటం వల్ల సరైన వసతులు లేక ఇబ్బం దులు పడాల్సి వచ్చిందని లబ్ధిదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాల నుండి పట్టణాలకు పేద ప్రజలు పనుల నిమిత్తం పిల్లల చదువుల కోసం వస్తుంటే అధికారులు మళ్లీ వాళ్ళని గ్రామాలకు పంపించే విధంగా ఈ లే అవుట్లో ఉన్నాయని ఇప్పటికే పలువురు లబ్ధిదారులు తమ కుటుంబం నివసించడానికి సెంటు భూమి సరిపోదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లబ్ధిదారులందరికీ పట్టణంలోనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కే మురళీకృష్ణ ,ఆనంద్ మోహన్, సీపీఐ నాయకులు కే రాము ,కోటేశ్వర రావు, మాధవ, మనీ ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను ప్రారంభించిన ఎంపిపి

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని దగదర్తి మండల ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్ నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కావలి ఆర్డీవో వి.కే. శీనా నాయక్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా దగదర్తి మండలంలో ప్రతి ఇంటికి వాలం టీరుతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే, ఆర్డీవో సంక్షేమ పథకాలు అందుతు న్నాయో లేదో అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల తహశీల్దార్, వాలం టరీలు, దగదర్తి మండల సర్పంచులు, నాయ కులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ను కలసిన జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు

విశాలాంధ్ర - కావలి : వైసీపీ నెల్లూరు జిల్లా యువజన విభాగ అధ్యక్షుడుగా నియమితుడైన శ్రీకాంత్ రెడ్డి ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకం గా కలిశారు. పట్టణంలోని ఎమ్మె ల్యే నివాసంలో కలసిన శ్రీకాంత్ శాలువా, బోకేలతో ఎమ్మెల్యేను సత్క రించాడు.

ఇంటూరి నాగేశ్వరావుని కలిసిన మన రాజ్యం వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నకేశవులు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: మనరాజ్యం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకే శవులు కందుకూరు

టిడిపి కార్యాల యం లో నియోజ కవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వ రరావుని ఆదివా రం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో దళితులకు జరుగు తున్న అన్యాయాలు, వారిపై దాడులు, వివక్ష తదితర అంశాలపై పోరాడుతున్నట్లు చెన్నకేశ వులు వెల్లడించారు. వీటిపై వచ్చే నెల 22వ తేదీన విజయ వాడలో భారీ బహిరంగ సభ నిర్వ హిస్తున్నామని, అందుకు సహక రించాలని కోరారు. అనంతరం చెన్నకేశవులు నాగేశ్వర రావుని శాలువాతో సత్కరిం చారు. నాగేశ్వర రావు, చెన్నకేశవులును సత్కరించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, 5వ వార్డు అధ్యక్షులు దాసరి ప్రమో ద్, మణికే మాల్యాద్రి, లింగా బాత్తిన మాల్యాద్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

తుమ్మలపెంట రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నా, గాయాలు పాలవుతున్నా ప్రభుత్వానికి,

అధికారులకు, అధికారంలో ఉన్న నేతలకు పట్టని కావలి - తుమ్మలపెంట రోడ్డుకు కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తాత్కాలిక మరమ్మతులు ఆదివారం చేపట్టారు. మత్స్యకార గ్రామాలకు, అంతే కాకుండా సముద్ర తీర ప్రాంతం లోని అనేక గ్రామాలకు ముఖ్య రహదారి కావడంతో రోడ్డు సరిగా లేక అనేక ప్రమాదాలు నిత్య కృత్యం అయిపోయింది. దీనితో చలించిన సుబ్బానాయుడు అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాడు. అయినప్పటికీ అధికారులలో చలనం లేకపోవడంతో ఆదివారం రోడ్డు అధ్వాన స్థితిని మెరుగుపరిచేందుకు తన సొంత నిధులతో జెసిబి లను ఏర్పాటు చేసి రోడ్డు మరమ్మతులు చేయించారు. గుంటల రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్న మాలేపాటిని అటుగా వెళ్తున్న వాహనదారులు అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ 2019 లో రూ.15.50 కోట్లకు టెండర్లు పూర్తయితే ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణం ఎందుకు చేపట్టలేదని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేపట్టడం లేదని, పనులు చేపట్టడానికి వచ్చే కాంట్రాక్టర్లు కమిషన్లు ఇవ్వలేక వెనుదిరుగుతున్నారన్నారు. ఎమ్మెల్యే కల్లబొల్లి మాటలతో మభ్య పెట్టడం కాదని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరి నాయుడు, మంచాల ప్రసాద్, గొట్టిపాటి రాము పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు వారం గడువు కావాలి: ఏఇ

విశాలాంధ్ర - కావలి: తుమ్మలపెంట రోడ్డు మరమ్మతులు చేపట్టిన కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని కావలి ఆర్ అండ్ బి ఏఇ భరత్ రెడ్డి ఆదివారం కలిశారు. సుబ్బానాయుడు చేపడుతున్న నిర్మాణ పనులను ఆపాలని వారు కోరారు. ఈ మేరకు స్థానిక ప్రజానీకం ఎందుకు ఆపాలని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం పనులు చేయదని, చేసేవారిని అడ్డు చెప్పడం ఎంతవరకు న్యాయం ప్రజలు ప్రశ్నించారు. దీనికి సమాధానంగా ఆర్ అండ్ బి అధికారి మాట్లాడుతూ వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. స్పందించిన సుబ్బానాయుడు మాట్లాడుతూ ఇప్పటికే ఎమ్మెల్యే, అధికారులకు ఇచ్చిన సమయం వృధా అయిపోయిందని ఇంకా ఏ నమ్మకంతో సమయం అడుగుతున్నారో చెప్పాలని కోరారు. మత్స్యకార గ్రామాలు అంటే ఎమ్మెల్యే కు ఎందుకంత ద్వేషమో చెప్పాలని ప్రశ్నించారు. నిర్మాణ పనుల నిమిత్తం కంకర, అవసరమైన పరికరాలను ఏర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్నానని బుధవారం లోపు అధికారులు చర్యలు చేపట్టకపోతే మరుసటి రోజు తానే రోడ్డు నిర్మాణం చేపడుతానని మాలేపాటి ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడిస్తానని హెచ్చరించారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర నియోజక

వర్గంలో అతి త్వరలో జరిగే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రను విజయ వంతం చేసేందుకు టిడిపి కార్యకర్త లందరూ సమిష్టిగా పని చేయాలని టిడిపి నగర అధ్యక్షుడు మామి డాల మధు పిలుపు నిచ్చారు. నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డు శ్రీరామ్ కాలనీలో ఉన్న మామిడాల మధు కార్యా లయంలో ఆదివారం క్లస్టర్.-1టిడిపి నేతల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జులై నెలలో నారా లోకేష్ పాద యాత్ర నెల్లూరు నగరానికి చేరు కుంటుందని 4,5 డివిజన్ల నుంచి ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున భాగస్వాములయ్యేలా కృషి చేయాలన్నారు. టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు పటిష్టమైన ప్రణాళి కతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో నాలుగవ డివిజన్ అధ్యక్షుడు కనసాని నారాయణరెడ్డి, మద్దినేని మాల్యాద్రి, గుణ్ణం బాలిరెడ్డి, అరుణమ్మ, హైమవతి పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి

- టిడిపి ప్రభుత్వం రావడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు

విశాలాంధ్ర -పరికుంటపాడు: ఉదయగిరి నియోజక వర్గ పరిధి లోని కలిగిరి టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఆదివా రం ని యో జకవర్గ స్థాయి ఎస్సీ సెల్ సమావేశం నిర్వహించారు. వరి కుం ట పాడు మండలంనుండి తాతపూడి లాభాన్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ ఆత్మీయ సమావేశానికి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయగిరి మాజీ శాసన సభ్యుడు బొల్లినేని వెంకట రామారావును పూలమాల శాలువాతో ఘనం గా సన్మానించారు. అనంతరం బొల్లినేని వెంకట రామారావు మాట్లా డుతూ రానున్న 2024 ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సైకో పాలనకు చరమగీతం పాడే విధంగా చూడా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కాకి ప్రసాద రావు, నందిపాటి ఆరోన్, నూనె ప్రసాదు, కొనిగిపోగు వెంగయ్య , ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు: మర్రిపాడు మండలం పొంగూరు మాలిచెలో నిర్వహించిన శ్రీ అచ్చ మాంబ పేరంటాల దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎడ్లచే బండ లాగుడు పోటీలను ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. గత 10 రోజులు అచ్చ మాంబ పేరంటాలు దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఆదివారం అమ్మ వారికి ప్రత్యేక పొంగళ్లు నిర్వహించి బండ లాగు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు, ఎమ్మెల్యేను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బ్రహ్మోత్సవ నిర్వాహకులు ఆలయ సంప్రదాయ పద్ధతిలో పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. ఈ

సందర్భంగా స్థానికులతో ముచ్చటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గత 10 రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విఘ్నంగా భక్తు లంతా కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉంద న్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వా హకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి అమ్మవారి జ్ఞాపికను అందచేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కాకాని నివాసంలో డిప్యూటీ మేయర్ రూప్

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: కాకాని నివాసంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో ఆయనకు సన్నిహి తంగా ఉన్న కార్పొ రేటర్లు వైసీపీ సిటీ నేతలు రాష్ట్ర వ్యవ సాయ సహకారశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డితో ఆదివారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకానితో పిచ్చా పాటీగా మాట్లాడారు. నెల్లూరు నగరంలో ఓవైపు వాడి వేడి మీడియా సమావేశాలతో కోరుతున్న నేపథ్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గానికి సంబంధించిన పలువురు నేతలు మంత్రి కాకానితో భేటీ కావడంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది.

శ్రీవాణి ట్రస్ట్ లో 100 కోట్ల అవినీతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీవాణి ట్రస్ట్‌లో వంద కోట్ల మేర అవినీతి జరిగిందని టిడిపి రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ లో 100 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. స్వచ్ఛంద సంస్థ అయిన టీటీడీ లో శ్రీవాణి ట్రస్ట్ పేరుతో జగన్ ప్రభుత్వం భారీ అవినీతికి తెరలేపింది అని విమర్శించారు. హిందు దేవాలయ వ్యవస్థ మీద నమ్మకం లేని జగన్ తిరుమలకు సతీసమేతంగా వెళ్లకుండా ఒక్కడే వెళ్లడం ద్వారా హిందు మతాన్ని అగౌరవ పరుస్తున్నాడని విమర్శించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ను జగన్ మరుగున పడేసారని, జగన్ పాలనలో హిందు దేవాలయాలపై వరుస దాడులు జరుగుతూనే ఉన్నాయని, చంద్రబాబు బ్రాహ్మణ సంక్షేమం కొరకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 285 కోట్లు ఖర్చు చేస్తే జగన్ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసి బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించాడన్నారు. యువగళం పాదయాత్రలో వెంకటగిరిలో బ్రాహ్మణుల సమస్యలు సానుకూలంగా విని స్పందించిన లోకేష్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. సీబీఐ ఛార్జ్ షీట్ లో తన మతాన్ని క్రిస్టియన్ గా చూపిన జగన్ తిరుమలలో డిక్లరేషన్‌లో సంతకం చేయక పోవడం ద్వారా అటు క్రిస్టియన్ మతాన్ని, ఇటు హిందు మత సంప్రదాయాలను పాటించకుండా మత సంప్రదాయాలపట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాడని దుయ్యబట్టారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల దుర్వినియోగంపై పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్ పెట్టి 285 కోట్ల రూపాయలు అనేక సంక్షేమ పథకాల ద్వారా ఖర్చు చేస్తే ఈ రోజు జగన్ కార్పొరేషన్ నిధులను నవరత్నాల పేరుతో దారి మళ్లించి బ్రాహ్మణులకు తీరని అన్యాయం చేసాడన్నారు. పేరుకు మాత్రమే బడ్జెట్ లో చూపుతూ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని దుయ్యబట్టారు. లోకేష్ బాబు పాదయాత్రలో వెంకటగిరిలో

టిడిపి రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్

బ్రాహ్మణులు లోకేష్‌ని కలి సి తమ సమస్యలు చర్చిం చారని, వాటికి సాను కూలంగా స్పందిం చిన లోకేష్ టిడిపి ప్రభు త్వం రావడం తోటే బ్రాహ్మణు ల సమస్యలు పరిష్కారం చేయడమే కాకుండా ఎండో మెంట్ నిధులతోనే కా కుండా ప్రభుత్వ నిధులు కూడా వెచ్చించి దేవా లయాల నిర్మాణం, నిర్వహణ, అర్చకుల సమస్యలు పరిష్కరి స్తామ ని తెలిపిన లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు ఎన్నికలలో విజ్ఞతతో ఆలోచించి బ్రాహ్మణుల సంక్షేమాన్ని చేపట్టే టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చే విధంగా మీ వంతు కృషి చేయాలని బ్రాహ్మ ణులను కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, క్రెడిట్ సొసైటీ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధ, పెనుబర్తి సాయిరాం, వేముల పాటి విజయ్, ఏంవేణు పాల్గొన్నారు.

అనిల్ కుమార్ గుమ్మడికాయలు, టెంకాయలు కొట్టుకోవాల్సిందే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అతి చిన్న వయసు లో అనిల్ కుమార్ యాదవ్ కు మంత్రి హోదా వస్తే దానికి వన్నె తీసుకురావాల్సింది పోయి దిగజారిన భాషతో ప్రతిపక్ష నేతలపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విమర్శిం చారు. నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన

మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ అనిల్ కుమార్ యాదవ్ నోరు తెరిస్తే వారిని కొడతాం వీరిని కొడతామంటూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఇంకొక తొమ్మిది నెలల తర్వాత ఆయనతో సహా వైసిపి నేతలు బూడిద గుమ్మడి కాయలు , టెంకాయలు కొట్టుకోవాల్సి వస్తుందని గిరిధర్ రెడ్డి వ్యాఖ్యా నించారు. గత 136 రోజులుగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలు ఎక్కడికక్కడ ఘన స్వాగతం పలుకుతూ, తమ సమస్యలు చెప్పుకుంటూ జన నీరాజనాలు పలుకుతున్నారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర చూసి వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు కల్లుతాగిన కోతుల్లాగా చిందులు వేస్తున్నారన్నారు. నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్‌యాదవ్ భాషను జిల్లా ప్రజలు అసహ్యించు కుంటున్నారని భాషను మార్చుకోవాలని హితవు పలికారు. ఇంత చిన్న వయసులో అంతమంచి పదవి వస్తే దాన్ని నగర ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగించకుండా, ఎంతసేపు నారా లోకేష్ ను, ప్రతిపక్ష నేతలను తిట్టడానికి ఉపయోగిస్తునందుకు నెల్లూరు నగర ప్రజలు ఎందుకా ఇటువంటి శాసనసభ్యుడిని ఎన్నుకు న్నామా? అని బాధపడుతున్నారన్నారు. అనిల్ కుమార్ యాదవ్‌కి పాత మిత్రుడిగా చెబుతున్నానని ఇక ఉండేది 9 నెలలు అవకాశమే అని, ప్రజలకు మంచి చేసి పేరుతెచ్చుకో.. ఇక తరువాత మళ్లీ ఎలాగో నువ్వు శాసనసభ్యుడిగా గెలిచే ప్రసక్తే లేదన్నారు. తమ రాజకీయ భవిష్యత్తు తెలుసని నెల్లూరు రూరల్ లో తాము విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాటి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.